# మనం



## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, వనపర్తి



సోమవారం । 20 । ఏప్రిల్ । 2026 పేజీలు: 6


## అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



2

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి





## జాగృతి కళాశాల విద్యార్థులకు మంత్రి జూపల్లి ఘన సన్మానం

వనపర్తి ఏప్రిల్ 19 (మనం ప్రతినిధి) వనపర్తి జిల్లా కేంద్రంలోని జాగృతి కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు, ఉమ్మడి జిల్లా స్థాయి మొదటి ర్యాంకులు సాధించడం ఎంతో గర్వకారణం అని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం జాగృతి కళాశాలకు వెళ్లి ర్యాంకర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ తోపాటు కళాశాల యాజమాన్య సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ కళాశాలలను తలదన్నేలా జాగృతి కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం వనపర్తి జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. ఆ తర్వాత ప్రిన్సిపాల్ వినోద్ తోపాటు కళాశాల యాజమాన్యం ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.





## నాయనపల్లి మైసమ్మ మమ్ముల దీవించమ్మ

- వారానికొక్కసారి అమ్మవారి జాతర....
- వేలాదిగా తల్లి వచ్చి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు...
- అమ్మవారికి ప్రతివారం లక్షల్లో ఆదాయం... సౌకర్యార్థం లేక భక్తులు ఆగమాగం...
- నాయనపల్లి మైసమ్మ అమ్మవారి ఆలయం చుట్టూ ఎటు చూసినా అపరిశుభ్రత లోపించింది...
- ఆలయంలో ఈవో రామేశ్వర చారి ఉన్నాడా లేడా...?
- అభివృద్ధి విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారు ఈవో సారు...



2

ఆదివారం రోజు వచ్చిందంటే చాలు నాగర్ కర్నూల్ జిల్లా నలుమూలల నుండి ప్రజలు, భక్తులు నాయన పల్లి మైసమ్మ తల్లి దగ్గరికి చేరుకొని ప్రత్యేకమొక్కులు తీర్చుకుంటారు. నాయన పల్లి మైసమ్మ అంటేనే అక్కడో ప్రత్యేకత ఉంటుంది. వారంలో ఒకరోజు జరిగే ఈ జాతరకు వేలాది మంది భక్తులు మైసమ్మ తల్లి దీవెనలు అందుకునేందుకు బారులు తీసుకుంటారు. ముఖ్యంగా ఈ జాతరలో స్పెషల్ మందు ముక్క లేనిదే జాతర కొనసాగాలని చెప్పవచ్చు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పెద్దకొత్తపల్లి మండలం నాయన పల్లి గ్రామ సమీపంలో ఉన్న మైసమ్మ అమ్మవారు కొలువుదీరారు. ఈ ఆలయానికి ఆదాయం ప్రతివారం లక్షల రూపాయలు వస్తున్న, సంబంధిత ఈవో భక్తుల సౌకర్యార్థం కోసం ఎక్కడ కూడా సరైన ఏర్పాట్లు చేయకపోవడం పట్ల భక్తులు, ప్రజలు తీవ్రస్థాయిలో ఆలయ అధికారులపై క్షేత్రస్థాయిలో ఆరోపనలు వెలువెత్తుతున్నాయి.



## రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువత దూరం ఉండాలి
- చారకొండ ఎస్సై పి.వీరబాబు

చారకొండ మండలంలోని వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పి వీరబాబు అన్నారు.ఆదివారం ఎస్సై ప్రకటనలో తెలుపుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని,నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వాహనదారులు వాహనం నడిపేటప్పుడు భద్రతా నిబంధనలు పాటించాలని మోటార్ వెహికల్ చట్టం(1988) భద్రతా గ్రామాలలో నియంత్రించే చట్టం(2019) ప్రకారం 18 సంవత్సరాలు నిండని పిల్లలు వాహనాలు నడిపితే,తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి 25 వేల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు,

2

# నాయనపల్లి మైసమ్మ మమ్ముల దీవించమ్మ

- వారానికొక్కసారి అమ్మవారి జాతర....
- వేలాదిగా తల్లి వచ్చి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు...
- అమ్మవారికి ప్రతివారం లక్షల్లో ఆదాయం... సౌకర్యార్థం లేక భక్తులు ఆగమాగం...
- నాయనపల్లి మైసమ్మ అమ్మవారి ఆలయం చుట్టూ ఎటు చూసినా అపరిశుభ్రత లోపించింది...
- ఆలయంలో ఈవో రామేశ్వర చారి ఉన్నాడా లేడా...?
- అభివృద్ధి విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారు ఈవో సారు...







ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఏప్రిల్ 19 (మనం బ్యూరో): ఆదివారం రోజు వచ్చిందంటే చాలు నాగర్ కర్నూల్ జిల్లా నలుమూలల నుండి ప్రజలు, భక్తులు నాయన పల్లి మైసమ్మ తల్లి దగ్గరికి చేరుకొని ప్రత్యేకమొక్కులు తీర్చుకుంటారు. నాయన పల్లి మైసమ్మ అంటేనే అక్కడో ప్రత్యేకత ఉంటుంది. వారంలో ఒకరోజు జరిగే ఈ జాతరకు వేలాది మంది భక్తులు మైసమ్మ తల్లి దీవెనలు అందుకునేందుకు బారులు తీసుకుంటారు. ముఖ్యంగా ఈ జాతరలో స్పెషల్ మందు ముక్క లేనిదే జాతర కొనసాగాలని చెప్పవచ్చు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పెద్దకొత్తపల్లి మండలం నాయన పల్లి గ్రామ సమీపంలో ఉన్న మైసమ్మ అమ్మవారు కొలువుదీరారు. ఈ ఆలయానికి ఆదాయం ప్రతివారం లక్షల రూపాయలు వస్తున్న, సంబంధిత ఈవో భక్తుల సౌకర్యార్థం కోసం ఎక్కడ కూడా సరైన ఏర్పాట్లు చేయకపోవడం పట్ల భక్తులు, ప్రజలు తీవ్రస్థాయిలో ఆలయ అధికారులపై క్షేత్రస్థాయిలో ఆరోపనలు వెలువెత్తుతున్నాయి. వేసవి కాలం దృష్ట సంబంధిత ఆలయ అధికారులు భక్తుల సౌకర్యార్థం కోసం టెంట్లు కానీ కనీసం ఆలయానికి సంబంధించిన పక్కా షెడ్లు కూడా లేకపోవడం తో చెట్ల కింద సేద తీర్చుకుంటున్న దుస్థితి నెలకొంది. కనీసం త్రాగడానికి మంచి నీళ్లు కూడా ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు, ప్రజలు దాహార్తి కోసం పడరాన్ని పాటు పడుతున్నారు.

## విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

నాయన పల్లి మైసమ్మ జాతరలో ఎటు చూసిన, ఏ షాపులో చూసిన మద్యం విచ్చలవిడిగా అమ్ముతూ భక్తుల జేబులు గుల్ల చేస్తున్నారు. జాతరలో మద్యం విక్రయాలు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా ఒక్కో క్వాటర్, బీరు బాటిల్లపై 40 నుండి 50 రూపాయల వరకు అధిక ధరలు అమ్ముతూ భక్తుల నుండి దోచుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదేంటి అనే ప్రశ్నిస్తే నీ ఇష్టం ఉంటే తీసుకో, లేదంటే ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ జోరుగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఇంత జరుగుతున్న



సంబంధిత ఎక్సైజ్ శాఖ పట్టించుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## ఆలయమంతా అపరిశుభ్రత దర్శనం

నాయన పల్లి మైసమ్మ దేవతను పూజించడానికి వస్తున్న భక్తులకు కనీసం ఉండడానికి చోటు లేకుండా ఆలయం పరిసర ప్రాంతాలు అంతా చెత్తా చెదారం, దుర్వాసన, అపరిశుభ్రతతో ఉండడం పట్ల భక్తులు అధికారులపై మండిపడుతున్నారు. భక్తుల సౌకర్యార్థం కోసం జాతరలో ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడం అధికారుల తప్పిదమేనని పలువురు ఆరోపిస్తున్నారు. ఆలయ చుట్టూ ఇటు చూసిన గాజు పెక్కులు, కళ్ళు తీర్థం, రక్తపు మడుగులు, రాళ్లు, రప్పలు అమ్మవారి ఆలయం చుట్టూ కనబడుతుంది. భక్తుల సౌకర్యార్థం కోసం సరైన సిబ్బందిని పెట్టి భక్తులకు ఎక్కడ ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటే ఇలాంటి పరిస్థితి దాపరించదంటున్నారు. వచ్చిన ఆదాయం గుడి అభివృద్ధితో పాటు భక్తుల సౌకర్యార్థం కోసం ఉపయోగించినట్లయితే ఆలయ పరిసరాలు అంతా పరిశుభ్రంగా ఉంటాయని భక్తులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా, రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు నాయనపల్లి మైసమ్మ ఆలయం వైపు ప్రత్యేక దృష్టి పెట్టి భక్తుల సౌకర్యార్థం కోసం అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- ఆన్‌లైన్ బెట్టింగ్ కు యువత దూరం ఉండాలి
- చారకొండ ఎస్సై పి.వీరబాబు

చారకొండ,ఏప్రిల్19(మనం న్యూస్): చారకొండ మండలంలోని వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పి వీరబాబు అన్నారు.ఆదివారం ఎస్సై ప్రకటనలో తెలుపుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని,నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వాహనదారులు వాహనం నడిపేటప్పుడు భద్రతా నిబంధనలు పాటించాలని మోటార్ వెహికల్ చట్టం(1988) భద్రతా గ్రామాలలో నియంత్రించే చట్టం(2019) ప్రకారం 18 సంవత్సరాలు నిండని పిల్లలు వాహనాలు నడిపితే,తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి 25 వేల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు,అదేవిధంగా నూతనంగా వాహనం కొనుగోలు చేసిన యజమాని 30 రోజులలోపు వాహనం రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే,నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్ వేయించుకోకుండా కాలం గడుపుతూ రోడ్డుపై వాహనం నడిపితే శిక్షాహర్యులు అవుతారని,వాహనం నడిపేటప్పుడు బండి పత్రాలు డ్రైవింగ్ లైసెన్సీ, ఆర్ సి,పొల్యూషన్,ఫిట్నెస్ వంటి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.కచ్చితంగా బండి నడిపేటప్పుడు వాహనదారులు సీట్ బెల్ట్,హెల్మెట్ ధరించి,మద్యం సేవించకుండా, త్రిబుల్ రైడింగ్,మితిమీరినా వేగం వెళ్లకుండా నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరిస్తారని,మనం వాహనం నడిపేటప్పుడు మన ఇంటి దగ్గర మన కుటుంబం భార్య,పిల్లలు ఉంటారని



గమనించుకొని కుటుంబం బజారుపాలన పడకుండా,సురక్షిత గమ్యం చేరాలని ఎస్సై వాహనదారులను కోరారు.

## ఆన్‌లైన్ బెట్టింగులకు మోసపోవద్దు

ఆన్లైన్ మోసాలకు బలి అయ్యి కుటుంబం బజారున పడుతున్నారని,అలాంటి ఆన్లైన్ బెట్టింగులు,గేములకు సైబర్ నేరగాల చేతిలో బలి అయ్యి,అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఇటీవల జరిగిన ఒక ఘటనకు నిదర్శనం అని,కుటుంబం,భార్య పిల్లలు బజారున పడతారని కనుక మండల ప్రజలు యువత ఆన్లైన్ మోసాలకు,జూదాలకు దూరం ఉండాలని యువతకు ఎస్సై పిలుపునిచ్చారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం
- రైతులకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం
- జడ్చెర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

జడ్చర్ల మిడ్జిల్ ఏప్రిల్ 19 ( మనం న్యూస్ ): అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం మిడ్జిల్ మండల కేంద్రంలో సింగల్ విండో కార్యాలయంలో యాసంగి సీజన్లో రైతులు పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి రైతులను కోరారు. కొనుగోలు కేంద్రాన్ని సింగల్ విండో వైస్ చైర్మన్ అల్వాల్ రెడ్డి, జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, మిడ్జిల్ గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతులకు అందుబాటులో ఉండే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. వానాకాలం సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్న వేళ రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారన్నారు.

మిడ్జిల్ మండల పరిధిలోని రాణి పేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మాధవి మల్లేష్ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో ప్రారంభించారు. వేసవికాలం దృష్ట్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి ముందుకు రావడం అభినందనీయమని ఆయన అన్నారు కార్యక్రమంలోపీసీసీ మాజీ కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ రబ్బానీ వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కల్వకుర్తి మున్సిపాలిటీలో వీధి కుక్కల స్వైరవిహారం

**రెండేళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి...**

**తీవ్రంగా గాయపడ్డ రెండేళ్ల బాలుడు సూఫీయాన్...**

**మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం నీలోఫర్ ఆసుపత్రికి తరలింపు...**

**భయం గుప్పిట్లో కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజలు...**

**వీధి కుక్కల నివారణపై చర్యలు తీసుకోవాలని ప్రజల ఆవేదన....**

కల్వకుర్తి ఏప్రిల్19(మనం న్యూస్): కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రతిరోజు కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఏదో ఒక కాలనీలో వీధి కుక్కలు బాటసారులతో పాటు చిన్నారులపై దాడులు జరుగుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.తాజాగా ఆదివారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో సూఫీయాన్ అనే రెండేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి.ఈ ఘటన కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో తీవ్ర కలకలం రేపింది. వీధి కుక్కలను చూస్తే కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజలతో పాటు చిన్నారులకు వణుకు పుడుతుంది.. కల్వకుర్తి మున్సిపాలిటీలో రోజురోజుకి వీధి కుక్కలు రెచ్చిపోయి దాడులకు పాల్పడుతుండడంతో మున్సిపాలిటీ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.నెల రోజుల కిందట కల్వకుర్తి మున్సిపాలిటీలోని విద్యానగర్ కాలనీలో ఓ పిచ్చికుక్క స్వైర విహారంతో ఐదు మందిని తీవ్రంగా గాయపరిచింది..కల్వకుర్తి మున్సిపాలిటీలో నిత్యం ఇలాంటి ఘటనలు జరుగుతున్న కుక్కల నివారణపై మున్సిపాలిటీ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో వందల సంఖ్యలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీధి కుక్కలు కరిస్తే వెంటనే మరణించకపోయిన తద్వారా వ్యాపించే రేబిస్ వ్యాధి ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని మున్సిపాలిటీ ప్రజలు భయాందోళన చెందుతున్నారు.కల్వకుర్తి మున్సిపాలిటీలోని వీధి కుక్కల నియంత్రణకు మున్సిపాలిటీ అధికార యంత్రాంగం వాడు కౌన్సిలర్లు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి వీధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టి శాశ్వత పరిష్కారం కనుగొనాలని ప్రజలు కోరుతున్నారు.. వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డ రెండేళ్ల బాలుడు సూఫియాన్ కు కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ నగరంలోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.



## భాస్కర్ రెడ్డి కుటుంబానికి మనోధైర్యం

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

చారకొండ,ఏప్రిల్19(మనం న్యూస్): గోకారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అంతిరెడ్డి భాస్కర్ రెడ్డి గుండెపోటుతో మరణించడంతో మండల నాయకులతో సమాచారం తెలుసుకొని ఆదివారం వారి స్వగ్రామం గోకారం లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి,కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు.భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు స్థిర స్థాయిగా నిలుస్తాయని,సర్పంచ్ గా గ్రామానికి సేవలందించి గ్రామ ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తిగా నిలిచిపోయారని వారి సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. వారితోపాటు చారకొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీముడు నాయక్,నాయకులు గోపీనాయక్, బొడ్డుపల్లి కొండల్, కృష్ణారెడ్డి,చిత్తారి వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి వివిధ పార్టీల నాయకుల పరామర్శ

కొత్తకోట, ఏప్రిల్ 19 (మనం న్యూస్): మండల పరిధిలోని పాలెం గ్రామంలో శనివారం నాడు ఉపాధి కూలీ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు మట్టిదిబ్బలు కూలి గుండె శాంతమ్మ అనే మహిళా కూలి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా మాజీ సి డి సి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి మృతురాలు గుండె శాంతమ్మ నివాసానికి చేరుకొని పార్థివదేహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అలాగే మృతురాలు శాంతమ్మ కుమారుడు గుండె బాలకృష్ణ ను కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. గ్రామ మాజీ సర్పంచ్ చాపల రామకృష్ణారెడ్డి కొంత ఆర్థిక సహాయాన్ని బీసం చెన్నకేశవరెడ్డి , కొత్తకోట కౌన్సిలర్ నారమన్ అయ్యన్న, నాయకులు తిమ్మన్న, సీనియర్ జర్నలిస్ట్ ధనుష్ ద్వారా అందజేశారు. గ్రామ బిజెపి నాయకులు మృతురాలు శాంతమ్మ నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. గ్రామ బిజెపి నాయకులు మోహన్ కుమార్ కొంత ఆర్థిక సహాయాన్ని మాజీ ఎంపిటిసి మూలింటి మైబు, నాయకులు పెద్ది బాలయ్య, నరేందర్ రెడ్డి, పెద్ది సత్యం ద్వారా కుటుంబ సభ్యులకు కొంత ఆర్థిక సాయం అందజేశారు.








## స్కాలర్స్ కళాశాల విద్యార్థులను అభినందించిన చిన్నారెడ్డి

వనపర్తి ఏప్రిల్ 19 (మనం ప్రతినిధి) వనపర్తి జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇటీవల వెల్లడైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ కోర్సుల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి కార్పొరేట్ కాలేజీలను మైమరిపించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి ఆదివారం కళాశాలకు చేరుకొని విద్యార్థులను అభినందించి ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత కళాశాల యాజమాన్యంతో పాటు అధ్యాపక బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం జగదీశ్వర్, సత్యనారాయణ రెడ్డి, వరప్రసాదరావు, నాగేశ్వర్ రెడ్డిలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి నందిమల్ల యాదయ్య, యువ న్యాయవాది, కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్ బాబా, మణిగిల్ల బాలరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## దేవాదాయ భూమిని సోలార్ ప్లాంట్‌కు ఇస్తే ఆందోళన తప్పదు

**-సవాయిగూడెం గ్రామస్తులు, రైతుల హెచ్చరిక.**

వనపర్తి ఏప్రిల్ 19 (మనం ప్రతినిధి) వనపర్తి మండలం సవాయిగూడెంలో దేవాదాయ శాఖకు చెందిన పది ఎకరాల భూమిని సోలార్ ప్లాంట్ కు అప్పగిస్తే ఆందోళన తప్పదని గ్రామస్తులు, రైతులు, రైతు కూలీలు హెచ్చరించారు. గ్రామ సమీపంలో గల డి8 కాల్వకు అతి సమీపంలో ఉన్న వ్యవసాయ భూమిని కౌలు రైతులకు కాకుండా సోలార్ ప్లాంట్ కు ఇవ్వడం దేవాదాయ శాఖకు తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే కౌలు రైతులు, రైతు కూలీలు సుమారు 100 మంది జీవనాధారం కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. సోలార్ ప్లాంట్ కు ఇవ్వొద్దని గతంలోనే జిల్లా కలెక్టర్, రాష్ట్ర దేవాదాయ కమిషనర్, సెక్రటరీకి ఫిర్యాదులు కూడా చేశామని గుర్తు చేశారు. తాము చేసిన ఫిర్యాదులు పత్రాలు తమ దగ్గర ఉన్నప్పటికీ దేవాదాయ శాఖ ఈవో ఆంజనేయులు తమకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదంటూ బుకాయిస్తుండడం సరికాదన్నారు. సోలార్ ప్లాంట్ పనులను వెంటనే నిలిపివేసి కౌలు రైతులకు భూములు అప్పగించకుంటే ఎంతటి పోరాటానికైనా దిగుతామని వారన్నారు.









## అనారోగ్యంతో బాధపడుతూ రిటైర్డ్ ఏఎస్సై కృష్ణయ్య మృతి

**రిటైర్డ్ ఏఎస్సై కృష్ణయ్యకు మాజీ సర్పంచ్ బ్యంగి ఆనంద్ కుమార్ ఘన నివాళి...**

కల్వకుర్తి ఏప్రిల్19(మనం న్యూస్): కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ ఏఎస్సై కనుక కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బ్యంగి ఆనంద్ కుమార్ వెంటనే కల్వకుర్తి మున్సిపాలిటీలోని మృతుడు రిటైర్డ్ ఏఎస్సై కృష్ణయ్య నివాసానికి వెళ్లి ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బ్యంగి ఆనంద్ కుమార్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంట మున్సిపాలిటీ కౌన్సిలర్ చిత్తారి ఎల్లమ్మ శ్రీను,మాజీ కౌన్సిలర్ చిన్న,నాయకులు కేశవులు,పంబళ్ల శేఖర్, సత్యనారాయణ,పడకంటి వెంకటేష్,దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలు బాధాకరం

**కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ నాజియా మక్బూల్...**

కల్వకుర్తి ఏప్రిల్19(మనం న్యూస్): భారతీయ జనతా పార్టీకి చెందిన ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై ఇటీవల పార్లమెంట్ సమావేశంలో చేసిన వ్యాఖ్యలు బాధాకరమని కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ నాజియా మక్బూల్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నాజియా మక్బూల్ మాట్లాడుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పాకిస్తాన్ భారత్ విభజనతో పోల్చడం సమంజసం కాదని మండిపడ్డారు.రాజ్యాంగ బద్ధమైన



ఓ పదవిలో ఉండి ఎంపీ తేజస్వి సూర్య ఇలాంటి అవమానకర వ్యాఖ్యలతో పాటు ప్రజల ఆత్మగౌరవం కించపరిచే విధంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రజాప్రతినిధులు మాట్లాడేటప్పుడు సమయం పాటించాలని సూచించారు. తెలంగాణ ప్రజల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే ఉపసంహరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు.

# భాస్కర్ రెడ్డి జీవితం ప్రజాక్షేత్రంలోని ముగిసింది

**-ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి**



చారకొండ, ఏప్రిల్19(మనం న్యూస్): మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి జీవితం ప్రజాక్షేత్రంలోని ముగిసిందని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు,ఎఐసిసి కార్యదర్శి,సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీచంద్ రెడ్డి అన్నారు.చారకొండ మండలం గోకారం గ్రామంలో ఇటీవల అటస్మాత్తుగా మరణించిన మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి భాస్కర్ రెడ్డి మరణించిన విషయం గోకారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో తెలుసుకొని ఆదివారం వెల్దండ, చారకొండ మండల సీనియర్ నాయకులతో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ భాస్కర్ రెడ్డి 38యేండ్ల జీవితం కాంగ్రెస్ పార్టీ లోని జీవితం ముగిసిందని, ఒకసారి గ్రామానికి సర్పంచిగా, చారకొండ మండల నాయకుడిగా,ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకు అందుబాటులో అనునిత్యం అందరివాడిగా మెలిసి ప్రజాసేవకే అంకితమైన వ్యక్తి భాస్కర్ రెడ్డి అని అన్నారు.వారు పార్టీకి చేసిన సేవలు చిరస్మాయమని వారి సేవలను కొనియాడారు.

కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతి విజయ్ కుమార్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శులు మోతీలాల్ నాయక్,చారకొండ జమ్మికింది బాల్ రాం గౌడ్,కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షుడు పర్వత్ రెడ్డి,టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ డేరంగుల శేఖర్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తక్కళ్ళపల్లి శేఖర్,జేపల్లి సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్,జూపల్లి మాజీ సర్పంచ్ పాలది మల్లీశ్వరి బాల్ రాజ్,యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లయ్య,బొడ్డుపల్లి కొండల్,నా రోజీ లింగాచారి,జమ్ముల నాగేష్,జగత్ రెడ్డి, మాధవరెడ్డి,భాస్కర్,ప్రకాష్,సతీష్,మండల నాయకులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నలవెల్లి వెంకటేష్

**- అప్పారెడ్డిపల్లి లో సన్మానం**

చారకొండ,ఏప్రిల్19(మనం న్యూస్): తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలు హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా చారకొండ మండలం శేరీ అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దళిత బిడ్డ,తెలంగాణ ఉద్యమంలో తన పాట గళంతో వెలుగెత్తి చాటిన నల్లవల్లి వెంకటేష్ ను ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకోవడం జరిగింది.రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన వెంకటేష్ ను తన స్వగృహం శేరీ అప్పారెడ్డిపల్లి గ్రామంలో సన్మానించిన గ్రామ ప్రజలు,పెద్దలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోలి రామకృష్ణారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ చలమల్ల భగవాన్ గౌడ్,ఆఫీసు లక్ష్మయ్య,కొమ్ము మహేష్, ఆర్కంటి శేఖర్,కోర్ర మణిపాల్,రామకృష్ణ,గోలి జన్ను,వారితోపాటు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మసిగుండ్లపల్లిలో భ్రమరాంబికాదేవి పంచలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**గ్రామ అభివృద్ధికి పలు పనులకు శంకుస్థాపన**



జడ్చర్ల,మిడ్జిల్ ఏప్రిల్ 19 (మనం న్యూస్): మిడ్జిల్ మండల పరిధిలోని మసిగుండ్లపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా దేవి కాశీ పంచలింగేశ్వర స్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆదివారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు.దేవాలయాన్ని ఎండోమెంట్ పరిధి లో ఏర్పాటు చేశారు.

అనంతరం గ్రామ సర్పంచ్ గోద శ్రీశైలం తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. 5 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ట్రాన్స్ ఫార్మర్ బుడ్డీలను ప్రారంభించారు నియోజక వర్గం లోని అన్ని గ్రామ ల అభివృద్ధే తన లక్ష్యమని, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.

బ్రహ్మోత్సవాలు భక్తి, సాంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ఉత్సవాలు గ్రామీణ సంస్కృతిని పరిరక్షిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాలల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు రేషన్ కార్డు లేనివారు,కొత్త పింఛన్లు మంజూరు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎడ్ల శంకర్ మిడ్జిల్ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య సాయులు .గౌస్ .రాంగౌడ్,చెన్నయ్య,ఉపసర్పంచ్ జనార్దన్ .దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య, నాయకులు, దుబ్బ చెన్నయ్య అధికారులు, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# అక్షరాలతో అనుబంధం.. 40 ఏళ్ల తర్వాత ఆత్మీయ కలయిక...!

**ఊర్కొండపేట ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..**



కల్వకుర్తి ఏప్రిల్19(మనం న్యూస్): కాలం మారినా,వయస్సు పెరిగినా ఆ స్నేహబంధం మాత్రం చెక్కుచెదరలేదు.. సరిగ్గా 40 ఏళ్ల క్రితం అదే బడి అదే తరగతి గది మళ్లీ అంతా ఒక్కటయ్యారు.ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-1986 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఆదివారం 'ఆత్మీయ సమ్మేళనం' పేరిట ఒకే వేదికపైకి వచ్చారు.

**భావావేశాల మధ్య జ్ఞాపకాల పందిరి....**

దాదాపు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ కాలం తర్వాత మిత్రులంతా కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణం మధుర జ్ఞాపకాలతో నిండిపోయింది. వృత్తిరీత్యా దేశ, విదేశాల్లో, వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు, తమ చిన్ననాటి స్నేహితులను చూడగానే భావోద్వేగానికి లోనయ్యారు.ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ,బాల్యంలోని అల్లరిని, తరగతి గది ముచ్చట్లను గుర్తుచేసుకున్నారు.ఎంతటి ఉన్నత పదవుల్లో ఉన్నప్పటికీ,స్నేహితుల మధ్య మళ్లీ పాత విద్యార్థుల్లా మారిపోయి గడిపిన ఈ సమయం తమ జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకమని వారు ఆనందం వ్యక్తం చేశారు.

**ఘనంగా గురు వందనం...**

తమను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన నాటి గురువులను ఈ సందర్భంగా విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉపాధ్యాయులు చెన్న కిష్టారెడ్డి,శివన్న, మనోహర్ రావు,శ్రీమతి వనజమ్మని సాదరంగా ఆహ్వానించి,పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. గురువుల పాదాలకు నమస్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు. తమ ఎదుగుదలకు పునాది వేసిన గురువుల సమక్షంలో ఈ వేడుక జరగడం గర్వంగా ఉందని విద్యార్థులు పేర్కొన్నారు.

**సామాజిక బాధ్యత వైపు అడుగులు...**

కేవలం కలయికకే పరిమితం కాకుండా,తమకు విద్యను అందించిన పాఠశాల అభివృద్ధితో పాటు ఊర్కొండపేట గ్రామంలోని నిరుపేద విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఏకగ్రీవంగా నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అబ్దుల్ జబ్బార్,దత్తు,ఆంజనేయులు, కృష్ణయ్య,కృష్ణారెడ్డి,వహీద్, శ్రీనివాస్ గౌడ్,యూసుఫ్ పాషా,వెంకటేశ్వరరెడ్డి, సాయిరెడ్డి,రవీందర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి,అబ్దుల్ రబ్,పాషా,విష్ణుమూర్తి, భాగ్యమ్మ,సుగుణ, తదితరులు పాల్గొన్నారు.



## మరణించిన కుటుంబానికి 5వేలు ఆర్థిక సాయం

**- టిపియుఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ శివశంకర్**

చారకొండ,ఏప్రిల్19(మనం న్యూస్): చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన యువకుడు కందుకూరి మధు మనస్థాపానికి గురై మరణించడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,టి పి యు ఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కొంగరి శివశంకర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం మధు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.మధు చనిపోవడం చాలా బాధాకరమైన విషయమని, చిన్నతనంలోనే చనిపోవడం భార్యాపిల్లలకు దూరము కావడం కుటుంబానికి తీరని లోటని అన్నారు.వారి వెంట సర్పంచ్ చిలికేశ్వరం శంకర్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాధగొని సాంబయ్య గౌడ్,వీరయ్య గౌడ్,పార్టీ అధ్యక్షుడు సిలికేశ్వరం నారయ్య, ఉపాధ్యక్షుడు కొట్ర సురేష్,వార్డు సభ్యులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం పంజుగుల యువత

**- బాలస్వామి కుటుంబానికి గ్రామ యువత అండ**

**- రూ.90,300 నగదు, 100 కిలోల బియ్యం అందజేత**

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 19 (మనం న్యూస్): కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన ఆండ్రే నిరంజన్, పద్మమ్మ చిన్న కుమారుడు ఆండ్రే బాలస్వామి గత నెల 25వ తేదీన మరణించడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న బాలస్వామి మృతితో ఆయన భార్య, ఇద్దరు చిన్నారులు తీవ్ర ఇబ్బందుల్లో పడిన పరిస్థితి ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న గ్రామ యువకులు మరియు స్నేహ బంధం యూత్ సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి బాలస్వామి కుటుంబానికి అండగా నిలిచారు. గ్రామంలోని యువకులు మరియు స్నేహ బంధం యూత్ సభ్యులు కలిసి రూ.90,300 నగదు సేకరించి కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా 100 కిలోల బియ్యాన్ని కూడా సహాయంగా ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ కవిత శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... బాలస్వామి ఇద్దరు కుమార్తెల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సేకరించిన నగదును వారి పేర్లపై ఫిక్స్డ్ డిపాజిట్ చేయిస్తామని తెలిపారు. అలాగే బాలస్వామి భార్యకు ఉపాధి కల్పించే దిశగా కూడా చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**పంజుగులలో స్నేహ బంధం యూత్ ఆదర్శం**

గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయం చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని స్నేహ బంధం యూత్ సభ్యులు తెలిపారు. బాధలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం ద్వారా సమాజానికి సేవ చేయడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. బాలస్వామి కుటుంబం ఒంటరిగా మిగలకుండా గ్రామం మొత్తం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సహాయ కార్యక్రమంలో బోడ శ్రీశైలం, వెలిజెర్ల శేఖర్,అనిశెట్టి రాజు,రొడ్డ ప్రభాకర్, హన్మకొండ నరేష్,సింగపాకుల లక్ష్మణ్,వెలిజెర్ల తిరుపతయ్య,ఎండి. మాసుమ్ వావిలాల సురేష్ మరియు తదితరులు ఉన్నారు .



## కుక్కల దాడులతో లేగ దూడ మృత్యువాత

**- రైతుల్లో ఆందోళన**

ఉప్పునుంతల, ఏప్రిల్ 19 (మనం న్యూస్): మండలంలోని కాంసానిపల్లి గ్రామంలో ఉరుకుక్కల దాడులు పెరిగిపోవడంతో పశువులకు ప్రాణహాని ఏర్పడుతోంది. ఆదివారం తెల్లవారుజామున గ్రామానికి చెందిన బొల్లు సత్యనారాయణ అనే పాడి రైతుకు చెందిన లేగ దూడపై కుక్కలు దాడి చేయడంతో అది మృతి చెందింది. ఈ ఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపింది.గ్రామస్తుల వివరాల ప్రకారం, ఇటీవలి కాలంలో కూడా ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయి. బొల్లు బాలయ్యకు చెందిన లేగ దూడలను, చీమర్ల యాదయ్యకు చెందిన మేక పిల్లలను కూడా ఊర కుక్కలు చంపినట్లు వారు తెలిపారు. కుక్కల గుంపులు రాత్రి వేళల్లో గ్రామంలో సంచరిస్తూ పశువులపై దాడి చేయడం వల్ల రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. పశువులపై ఆధారపడి జీవనం సాగించే రైతులకు ఈ ఘటనలు ఆర్థికంగా తీవ్ర దెబ్బతీస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత రైతులకు పరిహారం అందించాలని, అలాగే గ్రామంలో తిరుగుతున్న ఉరుకుక్కలను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.



## బస్తీ దవఖాన నిర్మాణానికి స్థల పరిశీలన...

కల్వకుర్తి ఏప్రిల్19(మనం న్యూస్): కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో నూతనంగా బస్తీ దవఖానా నిర్మించడానికి ఆదివారం కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీరాములుతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శివ,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తారి శీను,లాలునాయక్, పడకంటి వెంకటేష్,సాయి, లతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ పునర్జన్మ లాంటిది

**సర్పంచ్- మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్.**

వెల్దండ ఏప్రిల్ 19 (మనం న్యూస్ ) బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ పునర్జన్మ లాంటిది అని గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకట గౌడ్ కొనియాడారు.మండల కేంద్రానికి చెందిన నూతనగంటి సంపత్ తండ్రి సత్యనారాయణ అనే బాధితుడికి ఎల్‌ఓసీ 4,00,000/- లక్షల రూపాయల చెక్కును హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారం తో బాధిత కుటుంబానికి సహకారం అందించామని వారు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ముదికొండ కవిత రమేష్ , నూతన గంటి కుమార్, రమేష్ బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సి ఇంటర్ పరీక్షలు

**- పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం...**
**- డిఇఓ రమేష్ కుమార్ ....**



ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 29 (మనం బ్యూరో): తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (ఖీఖిఖీ) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్సి (పదో తరగతి) ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు నాగర్ కర్నూల్ జిల్లాలో ఏప్రిల్ 20వ. తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ పరీక్షలు ఏప్రిల్ 27వ. తేదీ వరకు కొనసాగనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు.

నాగర్ కర్నూల్ జిల్లాలో పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

ఆదివారం డిఈఓ రమేష్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా పరీక్షల వివరాలను వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా మండలం విద్యాధికారులు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలని డిఈఓ ఆదేశించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, శుభ్రత వంటి మౌలిక సదుపాయాలను సమృద్ధిగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షల సమయాల విషయానికి వస్తే, ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించబడతాయి. ఇంటర్మీడియట్ పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు కొనసాగుతాయని తెలిపారు. విద్యార్థులు కనీసం పరీక్ష ప్రారంభానికి అరగంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఆలస్యంగా వచ్చే వారికి ప్రవేశం ఉండదని డిఇఓ స్పష్టం చేశారు. జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట పట్టణ కేంద్రాల్లో మొత్తం 11 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రతి కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించి పర్యవేక్షణను కట్టుదిట్టం చేశామన్నారు. పరీక్షలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ప్రత్యేక స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లను కూడా ఏర్పాటు చేసినట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సి పరీక్షలకు మొత్తం 492 మంది విద్యార్థులు హాజరుకానుండగా, ఇంటర్మీడియట్ పరీక్షలకు 1097 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నరాన్నరు. వీరందరికీ హాల్ టికెట్లు ఇప్పటికే జారీ చేయబడినట్లు, విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్తో పాటు గుర్తింపు కార్డును తీసుకురావాలని డిఇఓ సూచించారు.

పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్లకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు.

అలాగే కాపీ కేసులను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) సౌకర్యాలను ప్రతి కేంద్రంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సౌకర్యాలను సమృద్ధిగా కల్పించామని స్పష్టం చేశారు. అవసరమైతే వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఈవో విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. అదేవిధంగా సమయపాలన పాటించాలని, ప్రశ్నపత్రాన్ని జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దని హెచ్చరించారు. మొత్తానికి, నాగర్ కర్నూల్ జిల్లాలో ఖీఖిఖి పరీక్షలు సజావుగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ అన్ని విధాలుగా సిద్ధమైందని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని డిఇఓ రమేష్ కుమార్ ఆకాంక్షించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

**ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు వరి ధాన్యము అమ్ముకోవాలన్న ఎమ్మెల్యే జిఎంఆర్.**

కొత్తకోట, ఏప్రిల్ 19 (మనం న్యూస్): పట్టణ కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో.. ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి.

అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్మిన వెంటనే 48 గంటల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. వరి ధాన్యం ఏ రకం సన్నాలు క్వింటాకు రూపాయలు 2389, సాధారణ రకం క్వింటాల్కు రూపాయలు 2350 మద్దతు ధర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. సన్న రకం దాన్యం క్వింటాల్కు రూపాయలు 500 బోనాసిస్తుందని పేర్కొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని సూచించారు.

రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎండ తీవ్రతకు గురై అనారోగ్యానికి గురికాకుండా తగు చర్యలు తీసుకుని మంచినీటి వసతి కల్పించాలని, షామియాన ఏర్పాటు చేయాలని.. వరి ధాన్యానికి సరిపడా గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి ప్రశాంత్, మున్సిపల్ చైర్మన్ అరుణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ పల్లవి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగారపు బీచుపల్లి యాదవ్, పిఎసిఎస్ సీఈవో బాలరాజు చారి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మండల నాయకులు ,వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.





## హిందూ ధర్మం.. విశ్వశాంతికి మార్గం!

**- ఐక్యత కోసం సనాతన సంకల్పం**
**భాజపా రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి.**

ఊరుకొండ ఏప్రిల్ 19 (మనం న్యూస్): స్థానిక మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం హిందూ సమ్మేళనం శాస్త్రోక్తంగా మంత్రోత్సవాల మధ్యన శోభయానకంగా కన్నుల పండుగగా ఆహ్లాదకర వాతావరణంలో స్థానిక సర్పంచ్ ఓర్సు అలివేలు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ హిందూ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర భాజపా నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వ్యాఖ్యానిస్తూ 'హిందువునని గర్వించు.. హిందువునై పుట్టినందుకు పరవశించు.'సనాతన ధర్మం సమున్నతమైనది మన సంస్కృతి శాశ్వతమైనది కాల ప్రవాహంలో ఎన్నో నాగరికతలు అంతరించిన మన హిందూ సమాజం నిక్కచ్చిగా నిలువెత్తు రూపంలో నిలిచే ఉందని,ఈ నేపథ్యంలో హిందువులందరినీ ఏకం చేయటానికి ఆత్మీయతను పంచుతూ జరుగుతున్న హిందూ సమ్మేళనమే ఒక అపురూపమైన ఘట్టమని,కుల మతాల భేదం వద్దు, హిందువు లందరూ ఒక్కటే ముద్దు అని హిందూ సమ్మేళనాల ప్రధాన లక్ష్యం సామాజిక సమరసత. సమాజంలోని విభేదాలను తొలగించి కుల రహిత వ్యవస్థీకృత సమాజాన్ని నిర్మించటం మన ధర్మాన్ని కాపాడుకోవడం కుటుంబ ప్రబోధన దేశభక్తిని పెంపొందించడం ఈ సమ్మేళనాల ముఖ్య ఉద్దేశమని ఆకాంక్షించారు. 'అమ్మంటే భరతమాత నాన్నంటే రామనామం'. సమ్మేళనం మంటే హిందువుల ఏకమిత్రా బృందం.గ్రామస్థాయి నుండి నగరాల వరకు జరుగుతున్న ఈ సమ్మేళనాలు కేవలం వేడుకలు కావు,అవి మన సంఘటితశక్తికి నిదర్శనాలు ప్రతీకలని మన సంఘటిత శక్తికి నిదర్శనాలని సనాతన ధర్మాన్ని గోమాత విశిష్టతను వేద విజ్ఞానాన్ని భావితరాలకు అందించడంలో ఈ సమ్మేళనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.యువత మేలుకుంటే దేశం గెలుస్తుంది.హిందూ ధర్మం ప్రపంచాన్ని ఏలుతుందని శతాబ్ది ఉత్సవాల వేల యువత చైతన్యవంతంగా సమ్మేళనాల్లో పాల్గొనడం శుభపరిణామం.పంచ పరివర్తన సూత్రాలను పాటిస్తూ దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని దిశా నిర్దేశం చేశారు.




**ఏకమవుదాం రక్షించుకుందాం**

'విశ్వ గురువుగా భారతదేశాన్ని నిలుపుదాం'.అనే నినాదంతో హిందూ మత సమ్మేళనం పండిత పూజారులు దయానందగిరి నేతృత్వంలో మనకు ఐక్యమత్యాన్ని సంస్కృతిపై గౌరవాన్ని దేశభక్తుని నూరి పోయడంలో నిష్ణాతుడుగా ఉంటూ హిందువులంతా సంఘటితమై ఉంటూ,సనాతన ధర్మ పరిరక్షణకు దేశ సంక్షేమానికి కృషి చేయడమే నిజమైన హిందూ సమ్మేళనం అంటూ జైహింద్.జై జై హింద్.జై హైందవాని నినదించారు.ఈ కార్యక్రమంలో హిందూ మత భక్తులు,గ్రామ పెద్దలు,మహిళలు,స్థానిక పూజారులు,యువకులు,అన్ని కులాల,వర్గాల మతాలవారు పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొనడం జరిగింది.